# పూర్తి మార్కుల సాధనలో అస్త్రం - జీవ శాస్త్రం

సైన్స్ సబ్జెక్టులో సులభంగా పూర్తి మార్కులు సాధించేందుకు వీలున్న విభాగం జీవశాస్త్రం (బయాలజీ). సరైన సమాధానం రాస్తే ఏమాత్రం మార్కులు తగ్గించడానికి వీలులేని సబ్జెక్టు ఇది. అందుకే ఇందులో స్కోరింగ్ సాధించడం సులభం. 50 కి 50 సాధించేందుకు అవలంబించాల్సిన ప్రణాళిక ఇదే....

ముందుగా సిలబస్‌ను 5 విభాగాలుగా విభజించుకోవాలి.

1. పటంగీసి భాగాలు గుర్తించడం( 5 మార్కులు)
2. వ్యాసరూప ప్రశ్నలు (4 మార్కులు)
3. 2,1 మార్కు ప్రశ్నలు
4. బిట్ పేపర్

**పటం గీసి భాగాలు గుర్తించడం:** పరీక్షలో రెండు విభాగాల నుంచి పటాలు ఇస్తారు. మొక్కలకు సంబంధించి ఒకటి, జంతువులకు సంబంధించి ఒకటి. వీటిలో ఒదానికి సమాధానం రాస్తే సరిపోతుంది. జంతు పటాలతో పోలిస్తే మొక్కలకు సంబంధించిన పటాలను గీయడం సులభం. అందువల్ల ముందుగా వీటిని ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. ఈవిభాగంలో

**ఆకు అడ్డుకోత,**

**ఉమ్మెత్త పువ్వు నిలువుకోత,**

**మొక్కల్లో అండ నిర్మాణం,**

**మొక్కల్లో ఫలదీకరణం,**

**మైటోకాండ్రియా**

ఇవి ప్రధాన మైనవి. వీటినే తరచూ పరీక్షల్లో అడుగుతున్నారు. వీటిని సాధన చేస్తే 5 మార్కులు సాధించినట్లే.

## వ్యాసరూప ప్రశ్నలు/ 4 మార్కుల ప్రశ్నలు:

వ్యాసరూప ప్రశ్నల ద్వారా 16 మార్కులు సంపాదించవచ్చు. వీటిని రెండు సెక్షన్లలో అడుగుతారు. సిలబస్‌ను రెండు భాగాలుగా చేసి మొదటి భాగం నుంచి 4, రెండో భాగం నుంచి 4 ప్రశ్నలు ఇస్తారు. వీటికి ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుంది.

మెదటి విభాగంలో యూనిట్ 1, యూనిట్ 3 లని క్షుణ్నంగా ప్రిపేరైతే 2 వ్యాసరూప ప్రశ్నలకి

సమాధానాలు రాయొచ్చు. ఈ యూనిట్లలో ఉన్న ప్రయోగ సంబంధ ప్రశ్నల్ని, బేధ రూప ప్రశ్నల్ని తరచూ పరీక్షల్లో అడుగుతున్నారు.

కాబట్టి ఈ ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు పట్టిక రూపంలో రాయాలి.
**ఉదా..** కుడికర్ణిక, ఎడమకర్ణిక బేధాలు రాయండి?

చివరి సగం చాప్టర్ల నుంచి వచ్చే వ్యాసరూప ప్రశ్నలు నిర్దిష్ట యూనిట్లనుంచి వస్తున్నాయి. హెచ్ఐవీ-ఎయిడ్స్ యూనిట్‌నుంచి 4మార్కుల ప్రశ్నలు కచ్చితంగా వస్తాయి. ఈయూనిట్‌లో ప్రిపేరవ్వాల్సిన ప్రశ్నల సంఖ్య చాలా తక్కువ. అదే విధంగా విటమిన్లు, సాధారణ వ్యాధులు పాఠ్యభాగాల్ని బాగా చదివితే ఈవిభాగంలో రాయాల్సిన వ్యాసరూప ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

ఈ ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు పాయింట్లవారీగా రాయడం ఉపకరిస్తుంది. సమాధానాన్ని కనీసం ఎనిమిది పాయింట్లగా రాయాలి. జవాబు, హెడ్డింగ్, సైడ్‌హెడ్డింగ్, ముఖ్యమైన పాయింట్లుగా విభజించి రాయాలి.

## 1, 2 మార్కుల ప్రశ్నలుః

ఈ ప్రశ్నలకు రాసే సమాధానాలు సూటిగా, సంక్షిప్తంగా ఉండాలి. వీటికి సమాధానాలు రాయాలంటే అన్ని పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలి.

కొన్ని చాప్టర్ల నుంచి కచ్చితంగా ఈవిధమైన ప్రశ్నలు వస్తాయి.
**ఉదాః** పర్యావరణ విద్య

ఈ యూనిట్‌నుంచి 1, 2 మార్కుల ప్రశ్నలు కచ్చితంగా వస్తాయి. ఇలాంటి పాఠాల్ని చదవడం వల్ల ఈ విభాగాల్లో సులభంగా మార్కులు సాధించవచ్చు.

**బిట్ పేపర్ః** బిట్ పేపర్లో పూర్తి మార్కులు సాధించడానికి పుస్తకంలో ప్రతి పాఠం వెనుకనున్న ఖాళీలు,సరైన సమాధానాలకు సంబంధించిన బిట్లు క్షుణ్నంగా ప్రిపేరవ్వాలి. బిట్ బ్యాంకుల్ని సాధన చేయడం, మాక్ టెస్ట్‌లు రాయడం లాభిస్తుంది.

ఈ విధంగా ప్రిపేరైతే జీవశాస్త్రంలో పూర్తి మార్కులు సాధ్యమే.

SAKSHI